ఆకాశవాణి హైదరాబాద్

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 01.10.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా పలు అవగాహన పత్రాలపై సంతకాలు జరుగుతాయి.
2. జాతీయ విపత్తు స్పందన నిధి నుంచి వరద ప్రభావిత రాష్ట్రాలైన గుజరాత్, మణిపూర్ త్రిపురకు ముందస్తు సహాయంగా 675 కోట్ల రూపాయలను విడుదల చేయడానికి కేంద్రం ఆమోదం తెలిపింది.
3. జమ్మూ కాశ్మీర్‌లో ఈరోజు శాసన సభ మూడోవది, చివరి దశ పోలింగ్ కొనసాగుతోంది.
4. నేపాల్ లో వరదముంపు ప్రాంతాల్లో మృతుల సంఖ్య 209కి పెరిగిందని ఆదేశ హోం శాఖ తెలియజేసింది.

--------------------

**JAMAICA PM-VISIT:**

జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా పలు అవగాహన పత్రాలపై సంతకాలు జరుగుతాయి. జమైకా ప్రధానమంత్రి రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతి ని కలుసుకుంటారు. తన నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన దేశంలో ఇతర ప్రముఖులను కలుసుకుంటారు. వాణిజ్య పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతారు. రేపు డా.ఆండ్రూ హోల్ నెస్ వారణాసి

సందర్శిస్తారు. కాగా.. భారత్- జమైకా మధ్య బలమైన చారిత్రక,  సంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారం బలోపేతమైతుంది. కీలకమైన రంగాలలో సహకారం మరింత పెరుగుతుంది. 2019లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన ఒక మిలియన్ అమెరికా డాలర్ల గ్రాంట్ తో జమైకాలోని కిట్ సన్ పట్టణంలో గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు అమలవుతోంది. జమైకాలో సుస్థిరమైన వృద్ధి సాధన కోసం మన దేశం కట్టుబడి ఉందని చెప్పడానికి ఈ కార్యక్రమం ఒక ఉదాహరణ కాగా.. ఇరు దేశాల మధ్య వాణిజ్య పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ద్వైపాక్ష వాణిజ్యం 66 మిలియన్ అమెరికా డాలర్లను అధిగమించింది.

**NSD**

**CENTRE- FLOOD**

జాతీయ విపత్తు స్పందన నిధి నుంచి వరద ప్రభావిత రాష్ట్రాలైన గుజరాత్ ,  మణిపూర్ త్రిపురకు ముందస్తు సహాయంగా 675 కోట్ల రూపాయలను విడుదల చేయడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. దీనిలో గుజరాత్‌కు 600 కోట్ల రూపాయలు ,  మణిపూర్‌కు 50 కోట్ల రూపాయలు, త్రిపురకు 25 కోట్ల రూపాయలు సహాయంగా అందిస్తారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సమయంలో భారీ వర్షాలు ,  వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఈ రాష్ట్రాలు నష్టపోయాయి. వరద బాధిత రాష్ట్రాలకు అన్ని విధాలా సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**BJP-PROTEST**

తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం - రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ ఎంపీలు , ఎమ్మెల్యేలు

హైదరాబాద్‌లోని  ధర్నా చౌక్ ,  ఇందిరాపార్క్ వద్ద   24 గంటల నిరసన దీక్ష      జరిపింది. పార్లమెంట్ సభ్యులు ఇ రాజేందర్ , డి.కె.  అరుణ , రఘునందన్ రావు, జి. నగేష్, ధరంపురి అరవింద్,  కె. విశ్వేశ్వర్ రెడ్డి  , కర్ణాటక బీజేపీ శాసన సభ్యులు అభయ్ పాటిల్ ఈ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్  - రైతులకు ద్రోహం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ వాగ్దానాల నుంచి వెనక్కి వెళ్లిందన్నారు.  పంట రుణాల మాఫీ పథకాన్ని పూర్తిగా అమలు చేయడంలో తెలంగాణ అధికార పార్టీ విఫలమైందని మండిపడ్డారు.

**NSD**

**CM-ATISHI**

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ,  అరవింద్ కేజ్రీవాల్‌పై క్రిమినల్ పరువు నష్టం కేసులో విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది.  ఓటరు జాబితా నుంచి నిర్దిష్ట వర్గానికి చెందిన    30 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారనే ఆరోపణలపై ఆప్ నేతల వ్యాఖ్యలపై ఢిల్లీ బీజేపీ నేత రాజీవ్ బబ్బర్ పరువునష్టం కేసు వేశారు.  న్యాయమూర్తులు హృషికేష్ రాయ్   , ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం నిన్న విచారణపై స్టే విధించింది   . అతీషి , కేజ్రీవాల్‌లు ఢిల్లీ   హైకోర్టు ఆదేశాలను సవాలు చేశారు.

NSD

**J&K-VOTER TURNOUT**

జమ్మూ కాశ్మీర్‌లో ఈరోజు   శాసన సభ   మూడో వది,  చివరి దశ పోలింగ్   కొనసాగుతోంది. ఓటర్లు    ఉత్సాహం  గా పోలింగ్ లో పాల్గొంటున్నారని ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి

తెలియజేశారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య కేంద్ర పాలిత ప్రాంతంలోని ఏడు జిల్లాల్లోని 40 అసెంబ్లీ సెగ్మెంట్లలో మొత్తం 5 వేల 60 పోలింగ్ స్టేషన్లలో ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభమైంది. ఓటింగ్ జరుగుతున్న స్థానాల్లో జమ్మూ ప్రాంతంలోని జమ్మూ , కతువా, సాంబా ఉధంపూర్ కాశ్మీర్ లోయలోని కుప్వారా , బారాముల్లా బండిపోరా ఉన్నాయి . ఎన్నికల సంఘం అన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసింది. అవసరమైన వారికి వీల్‌చైర్‌లతో పాటు తాగునీరు , విద్యుత్, టాయిలెట్, ర్యాంప్, కూర్చోవడానికి వీలుగా కుర్చీలు , షెడ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించింది. జమ్మూ కాశ్మీర్‌లో మొదటి రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్ 18 , 25 తేదీల్లో జరిగాయి. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.

NSD

**J&K MODI**

జమ్మూ కాశ్మీర్‌లో మూడోవది, చివరి దశ ఓటింగ్‌లో తమ ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను కోరారు. ఈరోజు ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో, మొదటిసారిగా యువ ఓటర్లు, మహిళలు భారీ సంఖ్యలో తమ ఓట్లు వేస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

NSD

**NEPAL FLOOD**

నేపాల్ లో వరదముంపు ప్రాంతాల్లో మృతుల సంఖ్య 209కి పెరిగిందని 29 మంది కనిపించకుండా పోయారని 142 మంది గాయపడ్డారని ఆదేశ హోం శాఖ తెలియజేసింది. సైన్యం, పోలీసులు కలిసి 4500కు పైగా ప్రజలను కాపాడారు. సహాయ రక్షణ పనుల్లో 425 మందిని కాపాడారు. రోడ్లు తెగిపోయి వంతెనలు దెబ్బతినడం వల్ల మౌలిక సదుపాయాలకు

తీవ్ర నష్టం జరిగింది. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగింది. జీవనోపాధి, వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నేపాల్ రాజధానికి దారితీసే రోడ్లను పునరుద్ధరించేందుకు ప్రభుత్వ శాఖలు కృషి చేస్తున్నాయి. మక్వాన్ పూర్ లో కొండచరియలు విరిగిపడి బైన్ సే – భీం పెడీ రోడ్డుపై అడ్డంకి ఏర్పడింది. పృధ్వీ జాతీయ రహదారిపై రాకపోకలను పునరుద్ధరించారు. ఈ రహదారిపై 1700 వాహనాలు రాజధాని ఖట్మండ్ లోకి ప్రవేశించాయి. సహాయరక్షణా పనుల్లో నేపాల్ ఆర్మీ అనేక రకాలుగా సహాయపడుతోంది.

**NSD**

**PM-ISRAEL**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల పశ్చిమాసియా పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమెన్ నెతన్యాహుతో మాట్లాడారు. తీవ్రవాదానికి ప్రపంచంలో చోటు లేదని నరేంద్రమోదీ ఒక ట్వీట్ చేశారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను అరికట్టి నిర్బంధితులను సురక్షితంగా విడిపించే ప్రయత్నాలకు, సత్వరం శాంతి, సుస్థితల పునరుద్ధరణకు భారతదేశం కట్టుబడి ఉందని భారత ప్రధానమంత్రి ఆ ట్వీట్ లో పేర్కొన్నారు.

**NSD**

**ISSF - JUNIOR WORLD CHAMPIONSHIP**

పెరూలోని లిమాలో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ ( ISSF) జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కు చెందిన పార్థ్ రాకేష్ మానే పురుషుల టీమ్ ఈవెంట్‌ను గెలుచుకోవడంతో పాటు , 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో మరొక స్వర్ణాన్ని కైవసం చేసుకున్నాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత టైటిల్ గెలిచిన తర్వాత , పార్థ్, అజయ్ మాలిక్ అభినవ్ షాలతో కలిసి 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం

సాధించాడు. జూనియర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో గౌతమి భానోత్, సాంభవి క్షీరసాగర్, అనౌష్క ఠాకూర్‌లు విజయం సాధించడం తో భారత్‌కు ఆ రోజు మూడో స్వర్ణం లభించింది . ప్రస్తుతం భారత్ పతకాల పట్టికలో 5 స్వర్ణాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

**NSD**

**ANKIT** **DP-II**

**01.10.2024**

**ISSF - JUNIOR WORLD CHAMPIONSHIP**

In shooting, Parth Rakesh Mane picked up a double gold in the 10m air rifle along with winning the men's team event in the on-going International Shooting Sport Federation (ISSF) Junior World Championship in Lima, Peru.

After winning the 10m air rifle individual title, Parth, combining with Ajay Malik and Abhinav Shaw, won gold in 10m air rifle men's team event . India’s third gold of the day came when Gautami Bhanot, Sambhavi Kshirsagar and Anoushka Thakur, won junior women’s 10m air rifle team event.

Parth Mane’s effort was the highlight of the day as He shot 250.7 in the 24-shot final to pip reigning junior Asian champion Huang Liwanlin of

China by 0.7.

Parth’s compatriots, the in-form Ajay Malik and the seasoned-at-15 Abhinav Shaw finished fifth and seventh, respectively. Ajay went down in shoot-off to Lindgren to finish with 186.7 while Abhinav bowed out in seventh with 144.2. As of now India continue to lead the medal tally with five golds at the end of competition day three of the on-going ISSF Junior World Championship.

**<><>MAYUR/IANS/1153 HRS**

**ANKIT : KAMINI DP-I 01.10.2024**

**J&K-VOTER TURNOUT**

In Jammu and Kashmir, a voter turnout of 11.60 per cent was recorded in the first two hours of voting in the third and last phase of Assembly polls today. Our Correspondent reports that long queues of enthusiastic voters are seen waiting for their turn to exercise their right to franchise. The voting began at 7 AM in all the 5060 polling stations across 40 Assembly segments of the seven districts of the Union Territory amid tight security arrangements. These districts are Jammu, Kathua, Samba and Udhampur in Jammu region, and Kupwara, Baramulla and Bandipora in

the Kashmir Valley. As part of the Election Commission's efforts to ensure transparency, all the polling stations are having webcasting facilities and are provided with Assured Minimum Facilities like drinking water, electricity, toilet, ramp, furniture, veranda/shed besides wheelchairs will also be provided to the needy. First two phases of assembly elections were held on 18th September and 25th September in Jammu and Kashmir. The counting of votes will take place on 8th October.

**<><><>**

**N. Gulshan Raina/Jammu/MAIL/1026 HRS**

J&K MODI

Prime Minister Narendra Modi has urged the voters to cast their votes in the third and final phase of voting in Jammu and Kashmir. In a social media post today, Mr. Modi expressed confidence that first-time young voters and women will cast their votes in huge numbers.

**BJP-PROTEST**

The MPs and MLAs of the Bharatiya Janata Party (BJP) Telangana unit began a 24-hour protest in Hyderabad demanding the Congress-led State government to fulfil the promises made to the farming community. The protest held at Dharna Chowk, Indira Park will conclude this morning. Members of Parliament E Rajender, D.K. Aruna, Raghunandan Rao, G. Nagesh, Dharampuri Arvind, and K. Vishweshwar Reddy are participating in the "deeksha".

BJP floor leader in Telangana Assembly A. Maheshwar Reddy, and

party MLAs also participated in the protest.

Speaking on the occasion, BJP leaders alleged that the Congress had betrayed the farmers by not implementing the promises made during the elections. They said after coming to power, Congress had gone back on its promises. They also slammed the ruling party in Telangana for failing to fully implement a crop loan waiver scheme.

**Chief Minister Atishi**

The Supreme Court has stayed the proceedings in a criminal defamation case against Delhi Chief Minister Atishi and Arvind Kejriwal. The defamation case was filed by Delhi BJP leader, Rajiv Babbar over the remarks of AAP leaders on the alleged deletion of names of 30 lakh voters belonging to a particular community from the electoral rolls. A bench of Justices Hrishikesh Roy and SVN Bhatti stayed the proceedings in the trial court yesterday.

Atishi and Kejriwal had challenged the Delhi HC order, which refused to quash the case saying the alleged remark prima facie lowered the reputation of the BJP.

**CENTRE- FLOOD**

The Centre has approved the release of 675 crore rupees to flood-affected States of Gujarat, Manipur and Tripura as an advance from National Disaster Response Fund (NDRF). Of the toal amount, 600 crore ruppes has been approved for Gujarat, 50 crore rupees for Manipur and 25 crore rupees for Tripura. These states have been affected by the extremely heavy rainfall, floods and landslides during the south-west monsoon this year. Ministry of Home Affairs said in a statement that the Central Government is fully committed to provide all possible assistance to flood-affected States.

**Bhupendra/0809**

**ANKIT DP-I 30.09.2024**

**DAY JAMAICA PM-VISIT**

**Prime Minister of Jamaica Dr. Andrew Holness arrived in New Delhi this morning on a four day official visit to India. Union Minister of State for Finance Pankaj Chaudhary received him at the airport. This is the  first visit of Mr Holness to India and also the first ever bilateral visit of a Prime Minister of Jamaica to India.** Earlier, Prime Minister Narendra Modi and the Jamaican Prime Minister have met several times on the sidelines of multilateral meetings.

**During the visit, Dr Holness will hold delegation level talks with Prime Minister Modi tomorrow and call on the President and the Vice President.** The visit will also provide an opportunity to him to meet with other dignitaries and interact with trade and industry leaders. A number of MoUs are expected to be signed during the visit giving a fillip to bilateral cooperation.

India and Jamaica share strong historical and cultural linkages, reflected in their shared colonial past, values of democracy and freedom, and passion for cricket. This visit is expected to bolster bilateral relations, enhance economic cooperation, and solidify the longstanding bonds between Jamaica and India.

**30.09.2024**

**NEPAL FLOOD**

Nepal's Ministry of Home Affairs confirms that the death toll has increased to 209 people, 29 people are still missing and 142 people are injured. Nepal Army and Police have rescued more than 4500 people. Army has rescued 425 people during its rescue and relief operations.

There is severe damage to infrastructure as roads are broken and blocked,16 bridges are damaged and there is severe loss of personal properties of residents in flood-affected areas. People's livelihoods and businesses are adversely affected. The Department of Roads is trying to remove debris from blocked roads connecting to the federal capital of Nepal. The Bhainse-Bhimphedi road has been blocked due to a landslide in Makwanpur. Two-way traffic has resumed along the Prithvi Highway after clearing the landslide debris this morning. Works are also underway to clear the landslides on other blocked roads. Over 1,700 vehicles have entered Kathmandu following the clearance of the Prithvi Highway which was blocked by a landslide at Jhyaplekhola in Dahding.

Passengers stranded along the BP Highway in Kavrepalanchowk due to flooding from the Roshi River are expected to be rescued soon. A Nepali Army team has been deployed to assist with the rescue operations using

ropes and aerial support.

<><><>

**KAH** **EP-I**

**30.09.2024**

**PM-ISRAEL**

Prime Minister Narendra Modi today spoke to Prime Minister of Israel Benjamin Netanyahu about recent developments in West Asia. In a tweet, the Prime Minister said, terrorism has no place in the world. He said it is crucial to prevent regional escalation and ensure the safe release of all hostages and India is committed to supporting efforts for an early restoration of peace and stability.

<><><>